క్లుప్తంగా

సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలి



శిశుమందిర్‌లో సామూహిక అగ్నిహోత్రం నిర్వహిస్తున్న భక్తులు

పెద్దశంకరంపేట(మెదక్): భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రతీ ఒక్కరూ కాపాడాలని విశ్వ ఫౌండేషన్ బాధ్యులు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం మండలంలోని సరస్వతీ శిశు మందిరంలో సామూహిక అగ్నిహోత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ.. పర్యావరణానికి పరిరక్షించడానికి అగ్నిహోత్రం, హోమాలు ఎంతగానో ఉపయోగపడతాయని, లోకకల్యాణార్థం అగ్నిహోత్రం చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ దత్తు, ఆర్‌ఎస్‌ఎస్ బాధ్యులు జైహింద్‌రెడ్డి, సీతారం, వీరప్ప, సతీష్‌గౌడ్, మల్లేశం, సంగమేశ్వర్, సర్వేశ్వర్, చంద్రశేఖర్ ఉన్నారు.

సన్మానం



కొడిపల్లిలో ఆర్‌టీసీ డీసీ శాఖయ్యను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): మెదక్ ఆర్‌టీసీ డిపోలో ఉద్యోగ విరమణ పొందిన డీసీ (డిపో క్యాషియర్) మాటూరి శాఖయ్యను మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, సొసైటీ వైస్‌చైర్మన్ చిన్నంరెడ్డి, శివాంజనేయులు, రాజుయాద్ పాల్గొన్నారు.

లక్ష్మీనర్సింహస్వామి కల్యాణ మహోత్సవం



స్వామివారి కల్యాణోత్సవంలో భక్తులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని సికింద్లాపూర్ లక్ష్మీనర్సింహ స్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రావణమాసం ఆఖరి ఆదివారం పురస్కరించుకొని స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. ఉత్సవ మూర్తులను పల్లకీలో ఊరేగించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ శశిధర్, ఆలయ ప్రధాన అర్చకులు ధనుంజయ్‌శర్మ, తదితరులు ఉన్నారు.

ఉత్తమ సేవా అవార్డు



ఉత్తమ సేవా అవార్డు అందుకుంటున్న శివ

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని ఖాజాపూర్ గ్రామానికి చెందిన సానిక్ష ఫౌండేషన్ చైర్మన్ ధరవత్ శివకు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉత్తమ సేవ అవార్డు, ప్రశంస పత్రం అందించారు. ఆదివారం హైదారాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వర్క్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శివకు ఉత్తమ సేవా అవార్డు, ప్రశంస పత్రం అందించి సత్కరించారు. వర్క్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు తన్వీర్ అహ్మద్‌ఖాన్, రాష్ట్ర కోఆర్డినేటర్ ముస్తాఫా చేతుల మీదుగా అవార్డును అందించి సత్కరించారు

నల్లపోచమ్మ.. చల్లంగా చూడమ్మా



కౌడిపల్లి(నర్సాపూర్): తునికి నల్లపోచమ్మను దర్శించుకుంటున్న భక్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి నల్లపోచమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు పూజలు చేశారు. ఉదయం ఆలయ అర్చకులు శివప్ప, రాజేశ్ అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులు బోనాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ రంగారావు, జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి పర్యవేక్షించారు.

దంచికొట్టిన వాన

జిల్లా వ్యాప్తంగా శనివారం రాత్రి నుంచి ఆదివారం సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. దీంతో ఆయా ప్రాజెక్టులతో పాటు పలు గ్రామాల్లోని చెరువులు, కుంటలు, కాల్వలపై నిర్మించిన చెక్‌డ్యాంలు పూర్తిగా నిండుకొని అలుగు పారుతున్నాయి. నిండుకుండలా ఉన్న ప్రాంతాలను వీక్షించేందుకు యువకులు భారీగా తరలివెళ్తున్నారు. అదేవిధంగా పలు గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. మరికొన్ని కూలిపోయాయి.

పలు గ్రామాలు, తండాలకు నిలిచిన రాకపోకలు
పొంగిపొర్లుతున్న చెరువులు, వాగులు



టేక్మాల్(మెదక్): పత్తిచేనులో చేరిన వర్షపునీరు



కౌడిపల్లి(నర్సాపూర్): లింగంపల్లి వాగు ఉధృతి ..



చేగుంట(తూప్రాన్): బీకొండాపూర్‌లో చెరువు మత్తడి



అల్లాదుర్గం(మెదక్): చిల్వెర జెడ్పీ పాఠశాల ఆవరణలో..



తూప్రాన్: వెంకటాపూర్(పీటీ)లో కూలిన పెంకుటిల్లు



వర్షంలోనే ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మరమ్మతులు చేస్తున్న సిబ్బంది



నర్సాపూర్ రూరల్: రహదారిపై కూలిన చెట్టును తొలగిస్తున్న సిబ్బంది



నిజాంపేట(మెదక్): నందిగామ సాయి చెరువు



నర్సాపూర్ చౌరస్తా వద్ద ఏర్పడిన గుంతలను పూడుస్తున్న మున్సిపల్ సిబ్బంది



కొల్చారం(నర్సాపూర్): ప్రవహిస్తున్న వాలు వాగు



రేగోడ్(మెదక్): జగిర్యాల చెరువులో చేరిన వర్షపు నీరు



చిన్నశంకరంపేట(మెదక్): ఖాజాపూర్‌లో..



రామాయంపేట(మెదక్): ప్రగతి ధర్మారం వద్ద రోడ్డుకు అడ్డంగా వేస్తున్న ముళ్లకంచె



చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని సూరారం-ధరిపల్లి రహదారిని మూసివేస్తున్న పోలీసులు



మనోహరాబాద్(తూప్రాన్): కూచారంలో ..



పెద్దశంకరంపేటలో చెరువును పరిశీలిస్తున్న అధికారులు



శివ్వంపేటలో కూలిన ఇంటిని పరిశీలిస్తున్న ఆర్‌డీఓ జగదీశ్వర్‌రెడ్డి



వెల్దుర్తి(తూప్రాన్): పాఠశాలలో ఆశ్రయం పొందుతున్న బాధితులు



చిలప్‌చెడ్(నర్సాపూర్): చిట్కుల్ బ్రిడ్జ్‌వద్ద మంజీరా నదిని పరిశీలిస్తున్న పోలీసులు



తూప్రాన్: పట్టణ సమీపంలోని కిష్టాపూర్ చెక్‌డ్యాం వద్ద అధికారులు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



జీఎం ఫౌండేషన్ చైర్మన్ మశ్చేందర్‌ను సన్మానిస్తున్న నాయకులు

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని కొప్పోల్ ఉమాసంగమేశ్వర దేవాలయంలో భక్తుల సందడి నెలకొంది. ఆదివారం శ్రావణమాసం చివరిరోజు సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. గుర్రపు మశ్చేందర్ ఫౌండేషన్ చైర్మన్ మశ్చేందర్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ బాపురాజు ఆయనను సన్మానించారు.

పదేళ్ల తర్వాత కాశీ బుగ్గ

ఆలయంలో పదేళ్ల తర్వాత కాశీబుగ్గ ఏర్పడింది. ఈ ప్రాంతంలో స్వయంభూగా వెలసిన ఉమాసంగమేశ్వర ఆలయంలో కాశీబుగ్గ రావడాన్ని భక్తులు ఎంతో పవిత్రంగా భావిస్తారు. గర్భగుడిలోకి నీరు చేరి శివలింగాన్ని తాకినట్లు అర్చకుడు సంగప్ప తెలిపారు. భక్తులు కాశీబుగ్గను దర్శనం చేసుకున్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అల్లాదుర్గ్ (మెదక్): మండల పరిధిలోని ముస్లాపూర్ జెడ్పీ పాఠశాలలో ఆదివారం 1988 – 89 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 35 ఏళ్ల తర్వాత కలిసిన విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్య నేర్పిన ఉపాధ్యాయులు సుధాకర్, మోహన్ రాజు, ఆనంద్, విజయ్, లింగమయ్య, కిష్టయ్య, రాధాకిషన్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



ముస్లాపూర్ జెడ్పీ పాఠశాలలో పూర్వ విద్యార్థులు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్: ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి పేర్కొన్నారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున నియోజకవర్గ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజలు అత్యవసరమైతేనే ఇళ్ల నుంచి బయటకు రావాలని, వాహనాలపై వెళ్లాల్సి వస్తే జాగ్రత్తగా నడపాలన్నారు. వాగులు కల్వర్టుల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. రైతులు పంట పొలాల వద్ద కరెంట్ మోటార్లు ముట్టుకోవాల్సి వస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కరెంటు స్తంభాలు ముట్టుకోవద్దని తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన రవిందర్‌కు సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే సునీతారెడ్డి అందజేశారు. సీఎంఆర్‌ఎఫ్ పథకంతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. ఆమె వెంట బీఆర్‌ఎస్ నాయకులు సత్యంగౌడ్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

వైభవంగా హనుమాన్ ఆలయ వార్షికోత్సవాలు



కౌడిపల్లి(నర్సాపూర్): సదాశివపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు



కోనాయపల్లి(పిటీ)లో హనుమాన్ ఆలయంలో పూజల్లో పాల్గొన్న పండితులు, గ్రామస్తులు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కోనాయపల్లి గ్రామస్తులు హనుమాన్ ఆలయ వార్షికోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఈ సందర్భంగా గ్రామస్తులు పండితులు రాముశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మన్నె గణేశ్, వడ్ల మహేశ్, దాస్, కల్యాణ్, నరేశ్, ప్రేమ్, సుధాకర్, విశాల్, తిరుపతి, శ్రావణ్, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని సదాశివపల్లిలో ఆంజనేయస్వామి ఆలయం ప్రథమ వార్షికోత్సవం వైభవంగా ఆదివారం నిర్వహించారు. గ్రామ పురోహితుడు ఉమాశంకరశర్మ ఆధ్వర్యంలో గణపతిపూజ నిర్వహించి, స్వామివారికి పంచామృతాభిషేకం, చందన అలంకరణ, హోమం తదితర ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ మాజీ సర్పంచ్‌లు నర్సింగారావు, వీరయ్య, వివిధ గ్రామాలకు చెందిన భక్తు లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు బోనాలు, జలపందిరి ఊరేగింపు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని ముట్రాజ్‌పల్లిలో ముత్యాలమ్మ ఆలయం వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా ఆదివారం ఆలయ నిర్మాత సతీష్, అంజలీ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు పెద్ద ఎత్తున బోనాలు తీసి, జలపందిరిని ఊరేగించి మొక్కులు తీర్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



బోనాల ఊరేగింపులో భక్తులు